ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 12-1-2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైనప్పుడు ప్రతిపక్షాల సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు క్షేత్రస్థాయిలో ఈ నెల 16 నుంచి 20 వరకు జరిగే పరిశీలనలో లబ్దిదారులను గుర్తిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.
3. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రియాద్ లో మంగళవారం జరిగే ఫ్యూచర్ మినరల్స్ ఫోరం సదస్సులో పాల్గొంటారు.
4. స్వామి వివేకానంద జయంతిని ఈ రోజు జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

----------------------------

**CM BOOK**

తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేంసేందుకు కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్. విద్యాసాగర్ రావు రచించిన ఉనిక ఆత్మకథను హైదరాబాద్ లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో అవసరమైనప్పుడు ప్రతిపక్షాల మద్దతు కూడా తీసుకుంటామని అన్నారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అనుభవం రాష్ట్రానికి ఎంతో విలువైనదని రేవంత్ రెడ్డి చెప్పారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఒడిశా గవర్నర్ కె. హరిబాబు, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**DESK**

-------------------------------

**PONNAM**

రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయిలో లబ్దిదారుల పరిశీలన జరుగుతుందని 21 నుంచి అర్హులైన వారి డేటా ఎంట్రీ చేస్తామని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో చేప్పారు. రేషన్ కార్డులకు గతంలో ఉన్న నిబంధనలే వర్తిస్తాయని కొత్త నిబంధనలు పెట్టడంలేదని స్పష్టం చేశారు. జిల్లాల నుంచి హైదరాబాద్ కు వలస వచ్చిన వారికి కూడా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభాకర్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని కూడా ప్రభాకర్ స్పష్టం చేశారు.

**--------------బైట్.... పొన్నం ప్రభాకర్ -------------**

MSL

-----------------------------

**KISHAN REDDY**

సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో జరిగే ఫ్యూచర్ మినరల్స్ ఫోరం మినిస్టీరియల్ రౌండ్ టేబుల్ సదస్సులో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రేపు ఆ దేశం వెళ్తున్నారు. ఎల్లుండి నుంచి మూడు రోజుల పాటు రియాద్ లో ఈ సదస్సు జరుగుతుంది. ఖనిజ వనరుల అభివృద్ధిపై ప్రధానంగా ఈ సదస్సులో చర్చలు జరుగుతాయి. వివిధ దేశాలకు చెందిన బొగ్గు, గనుల శాఖల మంత్రులతో కిషన్ రెడ్డి ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

MSL

---------------------------

**BHATTI**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిజినెపల్లి మండలం సాయిన్ పల్లి వద్ద 76 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి, బిజినెపల్లి మండలం పాలెం, తాడూర్ మండలం ఇంద్రకల్, నాగర కర్నూల్ మండలంలోని శ్రీపురం గన్యాగుల గ్రామాల్లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి తదితర ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ జరిగిన సభలో భట్టి

విక్రమార్క మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను సర్వతోముఖంగా అభివృద్ధి పరుస్తామని ప్రకటించారు.

--------------**బైట్....భట్టి విక్రమార్క**----------

పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేసి 12 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉమామహేశ్వర, చెన్నకేశవ ఎత్తిపోతల పథకాల పనులు కూడా పూర్తి చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

**PTC-NK**

---------------------------------------

**VIVEKANANDA**

స్వామి వివేకానంద 162వ జయంతిని ఈరోజు జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించడంతో పాటు ఆయన బోధనలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి తమ నివాసంలో స్వామి వివేకానందుని పటానికి పుష్పాంజలి ఘటించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యుడు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవంలో రాజకీయ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని వివేకానందుని పటానికి పూలమాలలు వేశారు. మెదక్ లో యువజన వ్యవహారాలు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్

పాల్గొన్నారు. సంగారెడ్డిలో బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు జి. అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డి, వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నిర్మల్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో యువజన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**PTC'S**

--------------------------------

**DAY –SRIDHAR BABU**

యువత ఎటువంటి సవాళ్లనైన ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని ఐటీ, పరిశ్రమల శాఖ డి. శ్రీధర్ బాబు కోరారు. ఈ రోజు జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రామకృష్ణ మఠంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్న చిన్న సమస్యలకే యువత ఈనాడు నిస్పృహ చెందుతున్నారని, ప్రతి ఓటమి విజయానికి మెట్లు అన్న విషయం గుర్తించాలని అన్నారు.

**MSL**

--------------------------------

**UTTAM**

సూర్యాపేట పరిసర ప్రాంతాల్లో, నేరెడ్ చర్ల పట్టణంలో 18 కోట్ల 57 లక్షల రూపాయలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్

కుమార్ రెడ్డి ఈ రోజు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేరెడ్ చర్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**PTC-SRPT**

-----------------------------------

**METRO**

హైదరాబాద్ మెట్రో రైలు రెండ్ దశలో ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు విస్తరణ ప్రణాళికను ఈ రోజు మెట్రో రైల్ సంస్థ ఎక్స్ వేదికగా విడుదల చేసింది. ఈ 7.1 కిలో మీటర్ల ఎలివేటెడ్ కారిడార్ లో ఎల్బీనగర్, చింతల్ కుంట, వనస్థలిపురం, ఆటోనగర్, లెక్చరర్స్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, హయత్ నగర్ స్టేషన్లు ఉంటాయి.

**PTC-HYD**

-----------------------------------

**TRAFFIC**

సంక్రాంతి పండుగ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని స్వస్థలాలకు నగరం నుంచి వేలాదిగా ప్రజలు తరలి వెళ్తుండడంతో హైదరాబాద్, విజయావాడ జాతీయ రహదారిపై నేడు మూడో రోజు కూడా భారీగా ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని పలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కూడా జనంతో కిటకిటలాడాయి. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద కార్లు, బస్సులు బారులు తీరాయి. అధికారులు రద్దీని వెంట వెంటనే తగ్గించే ప్రయత్నం చేసినా వాహనాల బారులు కొనసాగాయి.

**PTC-HYD**

-----------------------------

**KITE FESTIVAL**

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రేపటి నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ పతంగుల ఉత్సవం జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ఉత్సవంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కైట్ ఫ్లైయర్స్ పాల్గొననున్నారు.

**DESK**

------------------------------

**SEIZED**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మేకగూడలోని హేమాక్షి బేకర్స్ ఫ్యాక్టరీలో ఆహార భద్రతాధికారులు ఈ రోజు తనిఖీలు చేశారు. సుమారు 14 లక్షల రూపాయల విలువైన కాలం చెల్లిన బేకరీ ఆహార పదార్థాలను గుర్తించారు. లేబుల్ లేని కోకో పౌడర్ సంచులను, లిక్విడ్ జీఎంఎస్, కేక్ జల్, పాలపొడి, కాపికాన పౌడర్ మొదలైన వస్తువులను సీజ్ చేశారు.

**PTC-RR**

----------------------------

**CAMP**

భారత సైనిక దళాల్లోని మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా హెడ్ క్వార్టర్స్ అధ్వర్యంలో గోల్కొండలోని మిలిటరీ ఆసుపత్రిలో వైద్య శిబిరం నిర్వహించారు.

**MSL**

----------------------------

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 12th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**
**JNR:BSR** **PAGE NO. 01.**

**CM-BOOK**:

Chief Minister Revanth Reddy stated that efforts are being made to develop Telangana into a trillion-dollar economy. Chief Minister launched the autobiography book 'Unika' of former Governor Ch.Vidyasagar Rao in Hyderabad today. Speaking on the occasion, he said that the development of states would be complete only with the cooperation of the central government. The Chief Minister also mentioned that the support of opposition parties would be sought wherever necessary for the state's progress. He emphasized that the experience of former Governor Ch.Vidyasagar Rao is invaluable to the State. Haryana Governor Bandaru Dattatreya, Odisha Governor K. Haribabu, Union Minister Bandi Sanjay, State ministers Sridhar Babu, Ponnam Prabhakar and BJP MP Dr. K. Laxman among others participated in the event. 10 DESK

**KITE FESTIVAL**:

Traffic restrictions have been announced ahead of the International kite Festival that will be held in Hyderabad from tomorrow for three days at the Parade Grounds in Secunderabad. The state tourism and cultural department is organizing the event at the Parade Grounds, inviting both national and international kite flyers. Kite enthusiasts from various countries including Indonesia, Switzerland,

Australia, Sri Lanka, Canada, Cambodia, Scotland, Thailand, Korea, the Philippines, Vietnam, Malaysia, Italy, Taiwan, South Africa, and the Netherlands will be participating in the event.
07 DESK

**LIVE STOCK PROJECTS:**

Union Minister for Fisheries, Animal Husbandry and Dairying Rajiv Ranjan Singh will inaugurate Mega Entrepreneurship Development Conclave in Pune tommorrow. During the event, Singh will inaugurate 40 livestock projects worth more than 545 crore rupees. The objective of this conclave is to unite policymakers, federations, cooperatives, industry associations, entrepreneurs and financial institutions to unlock the potential of the livestock sector. It also provides a platform to the stakeholders to discuss challenges, share solutions and promote entrepreneurship to catalyze growth for the sector. 08 NSD

T & U:25



**T RAFFIC :**

Hyderabad-Vijayawada highway saw traffic jams for the third consecutive day today as thousands of families from Hyderabad and outskirts were heading to their native places in Telangana and Andhra Pradesh for Sankranti. Bus stations and railway stations in Hyderabad and Secunderabad were crowded with passengers.Cars, buses and other transport vehicles queued up at toll plazas on Hyderabad-Vijayawada highway even as authorities have taken special measures to ease the congestion. A huge rush was seen at the Panthangi toll plaza on

National Highway 65 near Choutuppal in the Yadadri-Bhongir district. In view of the rush, authorities opened additional gates. The vehicles were allowed to pass towards the Andhra Pradesh side through 12 gates. Only four gates were functioning for vehicles coming to Hyderabad from Andhra Pradesh.

10 PTC-HYD

**P O N N A M**:

The government of Telangana will launch the process to issue new ration cards from January 26. State Transport and Backward Classes Welfare Minister Ponnam Prabhakar told the media after meeting officials in Hyderabad today that the beneficiaries will be identified during the verification process at the field level between January 16 and 20. The data of identified beneficiaries will be entered from January 21 and new ration cards will be issued from January 26. He said the government has not laid down any new criteria for issuing new ration cards. He also assured that the families, who migrated to Hyderabad from districts, would also be issued ration cards. He said those who have lands in Hyderabad would be given priority under the Indiramma housing scheme to help them build houses. The minister said the government would also complete the double-bedroom houses whose construction was taken up by the previous government. 12

MSL

**T & U: 47**



**B H A T T I**:

Deputy Chief Minister Mallu Bhatti Vikramarka participated in several development programmes in Nagarkurnool district today. He inaugurated the Markandeya lift constructed at a cost of 76 crore rupees at Sainpalli village of Bijinepalli mandal. He laid the foundation stone for 33/11 KV power sub-stations at Potireddipalli in Thimmajipet mandal, Palem in Bijinapalli mandal, Indrakal in Taduru mandal, Sripuram and Ganyagula villages of Nagarkurnool mandal. Tourism, Culture and Excise Minister Jupally Krishna Rao, MP Mallu Ravi and other public representatives participated in the programs. Later addressing a meeting at the district headquarters Bhatti Vikramarka said that the combined Mahaboobnagar district would be developed comprehensively in the next five years. 10 **BYTE-BHATTI** PTC-NK

**C A M P**:

A Medical Outreach Camp was organised yesterday at Golconda, Hyderabad by Military Hospital Golconda under the aegis of HQ Telangana and Andhra Sub Area to reach out to the Veterans retired from the Indian Armed Forces and their dependents. Specialist treatment facilities were provided to the Veterans include General medicines, Surgery, Ophthalmology, ENT, Dental, Orthopaedic, Gynaecology and Cardiology including various diagnostic facilities. Approximately 350 veterans and their dependents attended the outreach camp. 07 MSL

**DAY-SRIDHAR BABU :**

Minister for IT and Industries, D. Sridhar Babu asked the youth to remain resolute and determined in the face of challenges. Speaking as the chief guest at an event organized by the Ramakrishna Math in Hyderabad today on the occasion of national youth day, the Minister said, “Many young people today feel defeated by minor obstacles. A single failure often makes them doubt their abilities. It is crucial to realize that setbacks are stepping stones to success. Victory belongs to those

who face challenges with unwavering determination. When the youth set their sights on a goal, there's nothing they cannot achieve." The Minister also praised the Ramakrishna Math for its efforts in empowering the youth and fostering a sense of national pride. 09

MSL



**A DD BHATTI:**

Bhatti Vikramarka also assured that the Palamuru Rangareddy lift irrigation project will be completed and water will be given to 12 lakh acres. He said umamaheswara and chennakesava lift irrigation projects in Achampet constituency will also be completed. 03 PTC-NGRKRNL

**M E T R O:**

As part of the second phase of metro expansion in Hyderabad, the route map from LB Nagar to Hayathnagar was released by the Hyderabad Metro Rail Corporation today on the 'X' platform. This elevated corridor, spanning 7.1 kilometers, will include stations at LB Nagar, Chintalkunta, Vanasthalipuram, Autonagar, Lecturers Colony, RTC Colony, and Hayathnagar. 05 PTC-HYD

**U T T A M :**

Irrigation Minister Uttam Kumar Reddy today laid the foundation stones for development works worth 18.57 crore rupees in Nereducherla town and surrounding areas of Suryapet district. Speaking on the occasion, the minister stated that efforts are underway to develop Nereducherla mandal in all aspects. He mentioned that construction of an Integrated School with a budget of 300 crore rupees has already been initiated in Gaddipally. He announced the release of 75

lakh rupees for the construction of a Shadi Khana in Nereducherla. 07

PTC-SPT

**KISHAN REDDY :**

Union Minister Kishan Reddy will travel to Riyadh tomorrow to participate in the 'Future Minerals Forum Ministerial Round table Conference' being held in the Saudi Arabian capital. The meetings, under the theme 'Towards Grand Agreement', will take place in Riyadh from the 14th for three days. The discussions will extensively focus on the development of mineral resources. On this occasion, Kishan Reddy will hold bilateral meetings with coal and mining ministers from various countries. 06

MSL



**SEIZED:**

Food safety officials conducted raids today on the Hemankshi Bakers factory in Mekaguda, Kothur mandal, Ranga Reddy district. The authorities identified expired bakery items worth ₹14 lakh and filed a case against the company. They seized unlabeled cocoa powder bags, expired liquid GMS, cake gel, milk powder, tapioca starch and hydrogenated vegetable fats during the operation. 05 PTC/RR

**GUIDELINES :**

The state government has released the guidelines for the Rythu Bharosa Scheme 2025. To ensure clarity on matters related to farmers, the orders were issued in Telugu. The government announced that the scheme would be implemented from the 26th of this month, providing an annual crop investment

assistance of ₹12,000 per acre. It clarified that the assistance would be given to landowners based on the agricultural land registered in the Dharani portal, while non-agricultural lands would be excluded from the scheme. The government also stated that ROFR (Recognition of Forest Rights) titleholders under the Forest Rights Act are eligible for the Rythu Bharosa scheme. The National Informatics Centre (NIC) will serve as the IT partner for implementing the scheme, which will be managed by the Director of the Agriculture Department. District collectors will be responsible for implementing the scheme and resolving grievances in their respective districts, as mentioned in the orders. 12

111 MID DAY

**VIVEKANANDA :**

Swamy Vivekananda's birth anniversary is being celebrated as National Youth Day today. On the occasion of 162nd Birth Anniversary, people garlanded his statues and portraits in various places and recalled his teachings. Chief Minister Revanth Reddy paid tributes by garlanding his portrait at his residence in Hyderabad. In the district Head quarters of Yadadri Bhuvanagiri, MLA Anil Kumar Reddy garlanded the statue of Swamy Vivekananda. In Rajanna Sircilla district, the birth anniversary of Swamy Vivekananda is celebrated in all mandals and leaders of political parties and youth associations garlanded the portraits of Swamy Vivekananda. In Medak, District Collector Rahul Raj participated in the celebrations organised by district youth affairs and sports department. In Sangareddy, the Statue of Vivekananda was garlanded by BJP District President Godavari Anji Reddy and Graduation MLC candidate Dr.C.Anji Reddy. Nirmal district youth affairs official Srikanth Reddy garlanded Vivekananda Statue in district head quarters. 13 124 PTC's



## HEAD LINES

-

01. Chief Minister Revanth Reddy said that support of opposition parties would be sought wherever and whenever necessary for the development of the State.

02. BC Welfare Minister Ponnam Prabhakar said that the beneficiaries of new ration cards will be identified during the verification process at the field level between 16 and 20 of this month.

03. Union Minister Kishan Reddy will participate in the Future Minerals Forum Ministerial Round Table Conference to be held in Riyad from Tuesday.

04. Swamy Vivekananda's birth anniversary was observed today as National Youth Day.

**O R D E R**

CM-BOOK → PONNAM (BYTE-T) → KISHAN REDDY →

BHATTI → ADD BHATTI ( BYTE FOR TELUGU) →

LIVE STOCK PROJECTS ( URDU) →/////**BREAK**////
→

VIVEKANANDA → SRIDHAR BABU →
UTTAM →

GUIDELINES(URDU) → METRO → SEIZED →

TRAFFIC → KITE FESTIVAL → CAMP →

AND OTHER ITEMS ( IF ANY) →